

# వయసు తొందర

-వులాపు బాలకేశవులు

నగరానికి దూరంగా ందమైన వాతావరణానికి దగ్గరగా వున్న కాలనీ అది. నాలుగు రోడ్ల కూడలిలో రెండంతస్థుల మేడపైన రోడ్డుకి పక్కనేవున్న గది నాది. బాచిలర్‌ని. ఎంతో కష్టపడితేగానీ ఆ రూం దొరకలేదు. ఇంటి ఓనర్ వృద్ధాప్యంలో వున్న ముసలామె. ఒక్కతే. భర్త తాలూకు గత స్మృతులను నెమరువేసుకుంటూ శేష జీవితాన్ని హాయిగా గడుపుతోంది. కింద పోర్షన్‌లో ఓ ఫ్యామిలీ. పైన పెద్ద గది నాకు కేటాయించి మరో చిన్న గదిలో ఇంటి బామ్మగారు కాపురముంటోంది. నేనేమో పాతికేళ్ల కుర్రాణ్ణి. సౌందర్య పిపాసిని. అయినా అస్ఖలిత బ్రహ్మచారిని. ప్రొద్దుట పది కాకముందే పత్రికాఫీసుకు డ్యూటీకి వెళితే తిరిగి రూంకొచ్చేసరికి ఎనిమిదయ్యేది. వంట రాదాయె. అందుకనే రాత్రి భోజనం కూడా బయటేచేసి ఆ తర్వాత ఏ పుస్తకాన్నో కౌగలించుకుని కరిగిపోయి రాత్రి కలల మధ్య కలత నిద్ర పోయేవాడిని. అలాంటి కలత నిద్రని ఛెళ్లున కొరడాతో కొట్టి ఆమడ దూరానికి నెట్టిన విచిత్ర సంఘటన ఒకటి మొన్న జరిగింది. అంతే పాతికేళ్ల వయస్సుకి ఏం కావాలో అది చూపించింది. అప్పట్నుంచీ మదినిండా మాధురోహలే. శరీరం నిండా కోర్కల కామనాళికలే. ఆ రోజు ఆదివారం కావడంవల్ల ఎర్రని ఎండ గదిలోకొచ్చి ముఖంమీద పడి చురుక్కుమనిపించేదాకా మెలకువ రాలేదు. బద్ధకంగా ఒళ్లు విరుచుకుని కిటికీ పక్క నిలబడ్డాను.


లేత నాజూకు అమ్మాయి కిందనున్న గేటు తీసుకుని లోనికి వస్తోంది. ఎవరింటికా అని పరీక్షించాను. దానితోపాటు ఆమె అందాన్ని కూడా. ఆమె అందంగా వుంది అంటే అందానికి చిన్నచూపు. అలాంటి గర్వంతో కూడిన అందంతో వుందామె. లోనికంటూ వచ్చి మా మేడ మెట్లెక్కి పక్క గదిలోకి వెళ్లింది. సరిగ్గా అది బామ్మగారు వుంటున్న గది. కిటికీ పక్క నుండి జరిగి తలుపు దగ్గరకు వెళ్లి క్రీగంట చూసానామెను. కాస్తంత దగ్గర కావడంవల్ల ఆమె శరీరంలోని అవయవాలన్నీ స్పష్టంగా కన్పిస్తున్నాయి.

''బామ్మా! అమ్మ నిన్నొక్కసారి సాయంత్రం ఇంటికి రమ్మంది'' అంటూ చేతిలోని స్టీలుగిన్నె బామ్మగారికి ఇచ్చి చకచకా క్రిందికి దిగి వెళ్లిపోయింది. ఆమె కన్పించినంతమేరా దారంతా నా చూపుల్ని పడేసి ఆమె అందాన్ని మౌనంగా ఆస్వాదించాను అపరమునిలా. తర్వాత ఆమె గురించి ఆలోచనలతో రెండురోజులు ఇట్టే గడిచిపోయాయి. యాంత్రికమయిన నా రొటీన్ లైఫ్‌లో కాసింత మార్పుని తీసుకొచ్చింది. ప్రతి ప్రత్యూషం మనోహరంగా వుంటే ప్రతి రాత్రీ విరహంతో గడిచిపోయేవి.



**అడల్ట్స్ ఓన్లీ!**

సాయం(త్రం కాగానే రూంకొచ్చి ఆమె గురించి ఎదురుచూసేవాడిని. మనసంతా చెప్పలేని గుబులు. గుండెల్నిండా కోర్కెల శకలాలు గడ్డ కట్టినట్టు ఆమె నా ఆలోచనల్లో దూరి నా హృదయమంతా నిండిపోయింది. ఓ రోజు చీకటిపడేవేళ అనుకోని అతిధిలా వర్షం వచ్చింది. వర్షంతోపాటు ఆమె కూడా వచ్చింది. తడిసిపోయిన బట్టలతో ఒకింత వణుకుతున్న, ముడుచుకున్న పుష్పంలా కనిపించింది నా కళ్లకు. బామ్మగారి గదికి తాళంవేసి వుంటే సరాసరి నా దగ్గరకే వచ్చింది బిడియంగా.




''ఏవండీ...'' కంఠంలో చిన్న వణుకు.

''ఆ ఏవండీ'' అన్నాను తిరిగి రెట్టిస్తూ. నాకు తెలీకుండానే నా కంఠంలో జీర. తడిసిన జుట్టు నుంచి పెదాలపైకి జారిపడుతున్న నీటిచుక్కల్ని కుడిచేత్తో తుడుచుకుని ''బామ్మగారూ లేరాండీ'' అంది.

''బిర్లామందిర్‌కెళ్లారండీ. ఏమైనా చెప్పమంటారా?'' ఈసారి ఫ్రీగా మాట్లాడాను. ఆమెలో కూడా బిడియం కొంచెం పోగొట్టుకున్నట్టే వుంది. వెంటనే-

''మీ పద్మ వచ్చి వెళ్లిందని చెప్పండి. బామ్మే అర్థం చేసుకుంటుంది.'' ఆ మాటకు వెంటనే బావుందన్నాను.

చివ్వున తల కొంచెం పైకెత్తి కోపంతో ''ఏవిటీ'' అంది.

''అదే మీ పేరు'' అన్నాను.

చప్పున పెదాలపైకి నవ్వు తొంగి చూసింది. కానీ నేను గమనిస్తానని కాబోలు పళ్ల కింద కింద పెదవి బిగపెట్టి ''మీకేం పన్లేదా'' అంటూ వెళ్ళబోయింది.

''మరలా దర్శనం ఎప్పుడు'' ఆత్రుతగా అడిగాను.

''దిసీజ్ టూ మచ్'' అంది వయ్యారంగా ఇంగ్లీషులో.

''అవును వయసులో వున్న మనిద్దరం కల్సి మాట్లాడుకుంటే టూమచ్చే'' అన్నా సాగదీస్తూ.

మరో మాట మాట్లాడకుండా మెట్లు దిగి వెళ్లిపోతూ మధ్యలో ఓసారి వెనక్కి తిరిగి ''వాగుడుకాయ'' అంది నన్నే.

ఆశ్చర్యం, ఆనందం రెండూ ఒక్కటిగా నన్ను పెనవేసుకుంటూ కలో నిజమో తెలీని అలౌకిక స్థితిలో ఉండిపోయాను కొన్ని క్షణాలు.

చీకటి చిక్కబడింది. వర్షం తగ్గింది కానీ మా కాంపౌండ్‌లోవున్న పారిజాతం చెట్ల నుండి ఎప్పుడో కు నిశ్శబ్దాన్ని భంగపర మంటూ నేల రాలుత ఏకాంతం. బయటంతా చీ వుంది. గదిలో ఒక్కడ్నీ ఒంట తోడు లేకుండా శరీరమంతా తోంది. మెదడంతా ఆవిరవుతు ఫీలింగ్. మంచంపై కూలబడి ఆలో స్తుంటే తెల్సింది పద్మ గురించి ఆలోచన వల్లే ఉత్పన్నమయిన స్థితి ఇదనీ. మరో రోజు పద్మ వచ్చింది.

ఈసారి లంగా ఓణీతో కాకుండా మోడ్రన్ అమ్మాయిలా జీన్స్‌ప్యాంట్, వైట్ టీషర్టు టక్‌చేసి వయ్యారంగా నడుచుకుంటూ వచ్చి బామ్మగారి గదిలోకి దూరింది. నాకేమో డ్యూటీకి వెళ్లే సమయం. ఏం చేస్తాం ఖర్మ అనుకుని బామ్మగారి గది పక్కనున్న మెట్లనుండి కిందికి దిగుతున్నాను. అలా నడుచుకుంటూ వెళ్తున్న నన్ను చూసి ఓరగా ''గుడ్‌మార్నింగ్ వాగుడు కాయ'' అంది.

అమ్మో! మరీ ఇంత తెగింపా? మనసులోనే అనుకుని గదిలోకి తొంగిచూస్తే బామ్మగారు బాల్కనీలో నిలబడి వడియాలు ఆరబెట్టుకుంటోంది.

''సేమ్ టు యూ పద్దూ'' అని చిన్న చిర్నవ్వు విసిరి డ్యూటీకి వెళ్లిపోయాను. ఆ పరిచయాన్ని పొడిగించి కొన్నిరోజులకు ప్రణయానికి దారి తీసేలా చేసాను. నా హృదయం తెల్సుకున్నదాన్లా పద్మ కూడా నన్ను గాఢంగా ప్రేమించింది. ప్రతి సాయంత్రం బామ్మ వంకతో నన్ను కలుసుకోవడానికి నా గదిలోకి వచ్చేది. చాలా చాలా కబుర్లు ఆమె చెబుతుంటే నేనే చాలాసార్లు మౌనం వహించాల్సి వచ్చేది. బామ్మ లేకపోవడం వలన నేరుగా నా గదికే వచ్చింది పద్మ. రాత్రి ఎనిమిదవుతోంది. గదిలో ఒక్కణ్ణే. వచ్చి మంచంపై కూర్చుంది. ఆమెను చూడగానే మరుగున పడిపోయిన కోరికల శిథిలాలకు చైతన్యం వచ్చి ఆకాశమంత ఎత్తయిన భవనంలా పేరుకుపోయింది నా మనసు. నా శరీరం ఆమె పొందుకోసం ఒళ్లు విరుచుకుంది.

''బామ్మ ఎక్కడికి వెళ్లింది?'' అంది మామూలుగా.

''ఎప్పుడూ బామ్మేనా? నేను కన్పించడంలేదా?'' కొంటెగా నవ్వుతూ అన్నాను.

పద్మ నిశ్శబ్దంగా నవ్వింది. పువ్వు ఒక్కొక్క రేకునీ విప్పుకున్నట్లు జడలోని విచ్చుకున్న మల్లెపూల సౌరభం మరింత ఉన్మత్తుడ్ని చేసింది. బయట వాతావరణం నాలాంటి వాడ్ని రెచ్చగొట్టేలా వుంది. సన్నని చల్లగాలికి అలుముకున్న నిశ్శబ్దాన్ని విచ్ఛిన్నం చేస్తూ కిటికీ రెక్కలు టపటపమని చిన్నగా కొట్టుకుంటున్నాయి. నా మనస్సులోని కోర్కెల పక్షి రెక్కల్లా.

ఆమెను ముద్దు పెట్టుకుంటే అన్న ఆలోచన అణువులా ప్రవేశించి అనంతంలా పెరిగిపోయేసరికి రెండు భుజాలు ఒడిసి పట్టుకుని దొండపండులాంటి పద్మ పెదాల్ని నా పెదవులతో బంధించాను.

''ఏయ్'' అంటూ విదిలించుకుని అదోలా చూసింది.

''ఐ లవ్ యూ పద్దూ. అందుకే నిన్ను ముద్దు పెట్టుకున్నాను. నీవు నన్ను ప్రేమించడంలేదా?'' ఇంకేం మాట్లాడాలో తెలియక ఆగాను.

''ఛీ... అందుకే మీ మగాళ్లంటే అసహ్యం'' మంచానికి దూరంగా జరుగుతూ. ఇద్దరి మధ్య లిప్తకాలం మౌనం. మరలా తనే అంది.

''ప్రేమిస్తే చాలా ఇంకేమైనా చేసేయవచ్చా?'' అని.

''జీవితాంతం కల్సి వుండాల్సిన వాళ్లం. కొంచెం అడ్వాన్స్


## A జోక్స్

### సాయం

''అబ్బబ్బ ఈ టూరులూ క్యాంపులూ కావు గానీ నాకు చాలా ఇబ్బందిగా వుందయ్యా! నేనింట్లో లేకపోయేసరికి అన్ని పనులూ చేసుకోలేక మా ఆవిడ నానా అవస్థ పడుతోంది'' వాపోయాడు ఆఫీసరు.

''ఈసారి మీరు క్యాంపుకెళ్లినప్పుడు నాకు చెప్పండి సార్, ఇంట్లో ఆవిడకు మీరు ఏవి పనులూ చేసిపెడతారో అన్నీ నేను చేసిపెడతా'' వాగ్దానం చేశాడు అసిస్టెంట్.

-వి.వి. సీతారామదాసు (గుంటూరు)

### బూతు

హరి, గిరి, రవి మాట్లాడుకుంటున్నారు.


''నాకు ఆడవాళ్లలో బాగా నచ్చేవి బుగ్గలు...'' అన్నాడు హరి.


''నాకు మాత్రం కళ్లు బాగా నచ్చుతాయి'' అన్నాడు గిరి.

కాసేపయ్యాక ''నువ్వేమీ చెప్పవేం?'' అన్నాడు హరి, రవిని.

''ఇప్పుడు బూతు పదం మాట్లాడ్డం నాకిష్టం లేదు'' అన్నాడు రవి.

-గుత్తుల శ్రీనివాసరావు (దొంతికుర్రు)




అయితే తప్పేమిటి?'' నేనే మరలా ఆమెకు దగ్గరగా జరిగాను.

బామ్మ వచ్చిన అలికిడి అయింది. మాట్లాడకుండా పద్మ లేచి వెళ్లిపోయింది పక్క గదిలోకి.

ఒకటి రెండు రోజులు ముభావంగా వున్నా తర్వాత ముద్దు పెట్టుకున్నా, కౌగలించుకున్నా ఏమీ అనేదికాదు. కానీ నా శరీరం అంతటితో ఊరుకునేదికాదు. ఆ అనుభవం కావాలని మారాం చేసేది. అక్కడికి వచ్చేసరికి సున్నితంగా తిరస్కరించేది పద్మ. మరుగుతున్న పాలల్లో ఫ్రిజ్ వాటర్ కుమ్మరించినట్టు నరాలన్నీ తిరుగుబాటు చేస్తుంటే వాటిని అణగదొక్కలేక నా శరీరం కోర్కె పాడే మౌన విరహ గీతాన్ని వింటూ నాలో నేను నరకం అనుభవిస్తున్నాను. ఈలోపునే మా ఇద్దరి విషయం బామ్మగారి ద్వారా పద్మ పెద్దవాళ్లకు తెలీడం, ఊరినుంచి మా ఫాదర్‌ని తీసుకొచ్చి వాళ్లతో మాట్లాడి వివాహానికి ఒప్పించాను. మరో నెలలో పద్మతో నా వివాహం. కోరుకున్నది లభించడం అదృష్టం. కొండొకచో వరం కూడాను. అలాంటి వరాన్ని పొందినా ఆ అనుభవం కూడా పంచుకోవాలనే కోర్కె చాలా బలంగా నాటుకుపోయింది నాలో మర్రిచెట్టు ఊడలా.

పద్మ పుట్టినరోజున ఆకుపచ్చ వోణీలో ప్రకృతి కన్యలా నా గదికి వచ్చింది. కేక్ తెచ్చి నా నోట్లో పెట్టబోతే నేనే దాన్ని సగానికి ఆమె చేత తినిపించి మిగిలిన సగభాగం నేను తిని ''పుట్టినరోజు పాపాయికి స్వాగతం'' అని చెప్పి కిందకు చూడమన్నాను.

బంతిపూలతో కింద 'మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే' చూసి సంతోషంతో ''థాంక్యూ శ్రీ'' అంటూ నా బుగ్గపై చిన్న ముద్దిచ్చి నా పక్కనే కూర్చుంది. మరలా నాలో కామరాక్షసుడు ప్రవేశించాడు. ఆ అనుభవంకోసం నరాలన్నీ సప్తస్వరాలుగా ఆలపించడం ప్రారంభించాయి. ఎర్రని తడియారని పెదవుల్ని చూసినా, బిగించిన బ్రాలోంచి బయటకురావాలని తొంగి చూస్తున్న ఎదపొంగుల్ని చూసినా కూర్చున్న తీరులో మడతపడిన పల్చటి పొట్టని, ఆ పక్కనే తోడుగా వున్న సన్నని నడుం మడతని చూస్తూ నిగ్రహించుకోలేక పద్మను ముద్దు పెట్టుకున్నా. ముందు ప్రతిఘటించలేదు. తర్వాత ఆమె జుట్టు వెనుకగా నా రెండు చేతుల్ని పోనిచ్చి బలంగా కౌగలించుకున్నాను తమకంతో. తృప్తితో పద్మ కళ్లు మూసుకుంది. అక్కడ్నుంచి నా చేతులు అలా అలా కదిలి ఆమె జాకెట్ హుక్స్ తెంపాయి. అంతే.

''ఛళ్''మంది నా చెంప. నిరుత్తరుడ్నయ్యాను. రెండు చేతులతో తన ముఖాన్ని దించుకుని ఏడ్వడం ప్రారంభించింది. ''సారీ పద్మా'' అన్నాను.

మరో మాట మాటాడక బట్టలు సర్దుకుని వెళ్లిపోయింది. పెళ్లిదాకా కనిపించలేదు. నేనే సముదాయించుకున్నాను. పెళ్లయింది దివ్యంగా. శోభనం.

మేఘ శకలాల్ని తీసుకొచ్చి చేసారా అన్నంత మెత్తగా పరుపు హంస రెక్కల్ని కత్తిరించి తెచ్చినట్టు మంచంపై పరచిన దుప్పటి తెలుపు, శీతాకాలం వేకువలో జారిపడ్డ మంచుబిందువుల్ని కరగనీకుండా ఒకటిగా వచ్చినట్టు మల్లెపూల తోరణాలు బిడియంగా, మౌనసాక్షిగా గదంతా తన వాసనల్ని నింపుతున్న అగరొత్తులు ఇద్దర్నీ ఒక్కటిగా కలిపే ప్రయత్నంలో తమదే ప్రథమస్థానం అని గర్వంగా నిలబడ్డ పాల్గ్లాసు. వీటన్నిటి సాక్షిగా మా శోభనం ఏర్పాటు చేసారు. దేవతలా తయారయి గదిలోకి వస్తూనే నాకాళ్లమీద పడింది.

''తప్పు'' అంటూ లేవదీసి మంచంపై కూర్చోబెట్టాను. తనే వెంటనే లేచి పాల గ్లాసు నాకిచ్చి ''సగం నాకివ్వాలి'' సిగ్గుగా అంది. పరిపూర్ణమైన స్త్రీలా కనిపించిన పద్మను చూస్తూ పాలు తాగిన తరువాత లైట్లన్నీ ఆపి బెడ్‌లైట్ స్విచ్ వేసాను. శిరస్సునుంచి అరికాలి వరకూ తనది అనేది ఏమీ లేకుండా నాకు సమర్పించి ఆనందంగా సహకరించింది. ఆమె అణువణువునీ స్వంతం చేసుకున్న ఆనందం నా హృదయమంతా నిండిపోయింది. ఇద్దరి శ్వాస ఒక్కటై ఆ గదిలో ఊపిరి తీసుకుంది.

గదిలోని గాలి వేడెక్కి ఆవిరైపోతే ప్రయాసపడ్తూ ఫాన్ తిరుగుతోంది ఇద్దరి శరీరంమీదనున్న స్వేదాన్ని దూరం చేయాలని. తొలిరాత్రి ఇంత మధురంగా, చెప్పలేనంత హాయిగా వుంటుందని ఇద్దరికీ ఇప్పుడే తెలిసింది. మా శరీరాలు అలిసి పక్కపక్కనే విశ్రాంతి తీసుకుంటుంటే నేనే అడిగా ''ఆ రోజెందుకు వద్దన్నావు. నామీద నమ్మకం లేకనా?'' అన్నా.

''ఇప్పుడు చెప్పకూడదుకానీ తప్పదు కాబట్టి చెబుతున్నా. మా అక్క ఒకతన్ని ప్రేమించింది. పెళ్లికిముందే అక్కని అనుభవించి తర్వాత నీతో నాకేం పనంటూ ఇక్కడ్నించి పారిపోయి అతను వేరే పెళ్లి చేసుకుంటే తనేమో మూడునెలల గర్భంతో తన శోకాన్ని ఎవ్వరికీ చెప్పకుండా నాకు చిన్న చీటీ ద్వారా తెలియజేసి ఓ చీకటి రాత్రి తన జీవితాన్ని తెల్లవార్చుకుంది. అప్పట్నుంచి నేను ఎవర్నీ ప్రేమించకూడదని అనుకున్నాను. మీ ప్రేమ, నిజాయితీ నన్ను ఆకర్షించి మీ ప్రేమలో పడ్డాను. పెళ్లికిముందే ఆ థ్రిల్‌ని అనుభవిస్తే మీరూ అలాగే చేస్తారేమోనని భయం. అంతేగానీ మిమ్మల్ని కించపరచాలని కాదు. మరి నన్ను మన్నిస్తారా?'' అంది బేలగా.

''ఇక చాలు. ఇంటర్వెల్ అయిపోయింది'' అని ఆమె పెదవులను మూసాను పద్మను మాట్లాడనివ్వకుండా.

★

ఒకటి రెండు రోజులు ముభావంగా వున్నా తర్వాత ముద్దు పెట్టుకున్నా, కౌగలించుకున్నా ఏమీ అనేదికాదు. కానీ నా శరీరం అంతటితో ఊరుకునేదికాదు. ఆ అనుభవం కావాలని మారాం చేసేది. అక్కడికి వచ్చేసరికి సున్నితంగా తిరస్కరించేది పద్మ. మరుగుతున్న పాలల్లో ఫ్రిజ్ వాటర్ కుమ్మరించినట్టు